12.07_Thur-Tharanam 1-8.qxd 7/11/2024 8:12 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శుక్రవారం జూలై 12 ,2024**
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుఆషాఢ మాసం - శుక్ల పక్షం
తిథి:షష్ఠి ఉ10.18 వరకుతదుపరి సప్తమి
వారం:శుక్రవారం (భృగువాసరే)నక్షత్రం:ఉత్తర మ2.54 వరకు యోగం:పరిఘము తె4.42 వరకుకరణం:తైతుల ఉ 10.18 వరకుతదుపరి గరజి రా11.18 వరకు
వర్జ్యం:రా12.13 - 1.59దుర్ముహూర్తము:ఉ8.11 - 9.03మరల మ12.31 - 1.23అమృతకాలం:ఉ6.55 - 8.42రాహుకాలం:ఉ10.30 - 12.00
యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 266 వైఎస్ఆర్/కడప శుక్రవారం 12 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 266 YSR/KADAPA Friday 12 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# ప్రపంచానికి భారత్ బౌద్ధాన్నిచ్చింది.. యుద్ధాన్ని కాదు:

## మోదీ

వియన్నా: జులై 11 (తరణం బ్యూరో)ప్రపంచానికి భారత్ బౌద్ధాన్ని ఇచ్చిందని.. యుద్ధాన్ని కాదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. భారత్ ఎప్పుడూ సర్వమానవాళి శాంతి, సామరస్యాలే కోరుకుందని తెలిపారు.21వ శతాబ్దంలో ఆ బాధ్యతను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆస్ట్రియా పర్యటనలో ఉన్న ఆయన అక్కడి భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రపంచ దేశాలు భారత్‌వైపు ఆసక్తిగా చూస్తున్నాయని మోదీఅన్నారు. భారత్ చేసే ఆలోచనలు, పనులను నిశితంగా గమనిస్తున్నాయని తెలిపారు. వేల సంవత్సరాలుగా భారత్ తమ నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని ప్రపంచంతో పంచుకుంటోందని గుర్తుచేశారు. తద్వారా యుద్ధానికి బదులు.. శాంతి, సామరస్యాన్ని ప్రచారం చేస్తోందని తెలిపారు. ప్రపంచం ఇప్పుడు భారత్‌ను 'విశ్వబంధు'గా చూస్తోందని.. అది మనందరికీ గర్వకారణమని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా భారత్‌పై తన భవిష్యత్ ప్రణాళికలను మోదీ ప్రకటించారు. దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తర్వాత వెయ్యేళ్ల పాటు అభివృద్ధి చెందిన, బలమైన దేశంగా కొనసాగేలా ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు.మోదీ పర్యటన గేమ్ ఛేంజర్: రష్యాభారత్ తరహాలోనే ఆస్ట్రియా చరిత్ర, సంస్కృతి చాలా పురాతనమైనది, గొప్పదని మోదీ అన్నారు. ఇరు దేశాల మధ్య బంధాలూ చరిత్రాత్మకమైనవని గుర్తుచేశారు. దీని వల్ల ఉభయ దేశాలూ లబ్ధి పొందాయన్నారు. సంస్కృతి, వాణిజ్యం.. అన్ని రంగాల్లో సహకారం



కొనసాగుతోందన్నారు. మోదీ ప్రసంగిస్తున్నంతసేపూ అక్కడి ప్రవాసులు 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' నినాదాలతో సభను హోరెత్తించారు.నంతరం రష్యా, ఆస్ట్రియా పర్యటనను ముగించుకున్న మోదీ భారత్‌కు బయలుదేరారు. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, ఆస్ట్రియా ఛాన్స్‌లర్ కార్ల్ నెహమ్మర్, అధ్యక్షుడు అలెగ్జాండర్ వాండర్ బెల్లెన్‌తో ప్రధాని ఫలవంతమైన చర్చలు జరిపారు. వివిధ అంశాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని పరస్పరం నిర్ణయించారు. రష్యాలోనూ అక్కడి భారతీయులను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.

# యూకే పార్లమెంట్‌లో.. భగవద్గీతపై భారత సంతతి ఎంపీ ప్రమాణం

లండన్: జులై 11 (తరణం బ్యూరో)ఇటీవల ముగిసిన బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అక్కడి పార్లమెంట్ దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ కామన్స్‌లో భారత సంతతి హవా కొనసాగింది.మొత్తం 27 మంది చట్టసభకు ఎన్నికయ్యారు. వారిలో ఒకరైన శివాని రాజాఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన వీడియోను నెట్టింట్లో షేర్ చేశారు. తాను భగవద్గీతపై ప్రమాణం చేసినట్లు వెల్లడించారు.లైసెస్టర్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి శివాని విజయం సాధించారు. ఆమె గెలుపుతో లేబర్ పార్టీకి గట్టిదెబ్బ తగిలింది. 37 సంవత్సరాలుగా ఆ స్థానం లేబర్ పార్టీకి కంచుకోట. ప్రస్తుత ఎన్నికల్లో భారత సంతతి నేత రాజేశ్ అగర్వాల్‌ను ఓడించి, ఆ కోటను ఈ కన్జర్వేటివ్ నేత బద్దలు కొట్టారు. ఈక్రమంలో ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన వీడియోను ఆమె ఎక్స్(ట్విటర్)లో షేర్ చేశారు. "లైసెస్టర్ ఈస్ట్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ.. పార్లమెంట్‌లో ప్రమాణం చేయడం గౌరవంగా భావిస్తున్నాను. రాజుకు విధేయతగా ఉంటానని గీతపై ప్రమాణం చేయడం గర్వంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. గుజరాత్ మూలాలున్న ఈ 29 ఏళ్ల శివాని వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు.ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 పార్లమెంటు స్థానాలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ మార్కు 326 సీట్లు కాగా లేబర్ పార్టీ 412 స్థానాల్లో గెలుపొందింది.




కన్జర్వేటివ్‌లు కేవలం 121 చోట్ల విజయం సాధించారు. దాంతో రిషి సునాక్ అధికారాన్ని కోల్పోయారు. బ్రిటన్ నూతన ప్రధానిగా కీర్ స్టార్మర్ బాధ్యతలు స్వీకరించారు

# బైడెన్ గెలవడం కష్టమే.. సొంత పార్టీ టాప్ ఫండ్‌రైజర్ క్లూనీ

వాషింగ్టన్: జులై 11. (తరణం బ్యూరో) అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్‌కు స్వపక్షం నుంచి రోజురోజుకీ వ్యతిరేకత ఎక్కువవుతోంది.పార్టీతో సుదీర్ఘకాలంగా అనుబంధం ఉన్న ప్రముఖ హాలీవుడ్ నటుడు, దర్శకుడు జార్జ్ క్లూనీ సైతం తాజాగా బైడెన్ పోటీపై పెదవివిరిచారు. ఆయనతో ఎన్నికలకు వెళ్తే గెలవడం కష్టమని అభిప్రాయపడ్డారు. అదే జరిగితే డెమోక్రాటిక్ పార్టీ అటు ప్రతినిధుల సభతో పాటు సెనేట్‌లోనూ మెజారిటీ కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీకి పెద్దఎత్తున విరాళాలు సమకూర్చుతున్న వారిలో క్లూనీ ఒకరు కావడం గమనార్హం. అలాగే ఆయనకు బైడెన్‌తో సుదీర్ఘకాలంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి."ఈ అధ్యక్షుడితో మనం నవంబరు ఎన్నికల్లో గెలవబోం. పైగా ప్రతినిధుల సభ, సెనేట్‌లోనూ ఓడిపోబోతున్నాం. ఇది నా ఒక్కడి అభిప్రాయం కాదు. ప్రతీ చట్ట సభ్యుడు, గవర్నర్ ఇదే భావిస్తున్నారు. వారందరితో నేను వ్యక్తిగతంగా మాట్లాడాను. క్లూనీ జూన్‌లో అతిపెద్ద విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దానికి విచ్చేసిన బైడెన్‌లో తాను చాలా మార్పులు చూశానని క్లూనీ తెలిపారు. 2010 నాటి.. కనీసం 2020 నాటి ఉత్సాహం కూడా ఆయనలో కనిపించలేదన్నారు. రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్‌తో సంవాదంలో అందరూ చూసిన వ్యక్తినే తామూ చూశామని తెలిపారు.ఓటమి హెచ్చరికలను విస్మరిస్తూ పోతే ట్రంప్ ఒండోసారి గెలుస్తారని.. అది ఊహించుకుంటేనే భయంగా ఉందని క్లూనీ అభిప్రాయపడ్డారు. సెనేటర్‌గా, ఉపాధ్యక్షుడిగా, అధ్యక్షుడిగా, ఓ స్నేహితుడిగా బైడెన్‌ను తాను ఎంతో ప్రేమిస్తానని చెప్పుకొచ్చారు. ఆయన వ్యక్తిత్వం, విలువలను తాను గౌరవిస్తానన్నారు. గత నాలుగేళ్లలో అనేక ఆటుపోట్లను ఆయన సమర్థంగా ఎదుర్కొన్నారని తెలిపారు.ఎన్నికలు సజావుగా జరిగితే ట్రంప్‌దే విజయం..బైడెన్‌తో (సంవాదం తర్వాత ట్రంప్‌నకు ఆదరణ మరింత పెరిగిందని 'సిక్కు అమెరికన్స్ ఫర్




ట్రంప్' గ్రూప్ అధినేత జస్దీప్ సింగ్ జస్సీ తెలిపారు. ఎన్నికలు చట్టబద్ధంగా జరిగితే ట్రంప్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రిపబ్లికన్ పార్టీ కోసం సిక్కులతో పాటు భారతీయులు, ఆసియావాసులు పెద్దఎత్తున విరాళాలు సేకరిస్తున్నారని తెలిపారు. వారంతా ట్రంప్‌తోనే ఉన్నారని పేర్కొన్నారు.ట్రంప్‌నకు మద్దతుగా ఉన్నందుకు ఒకప్పుడు చాలామంది తనని విమర్శించేవారని జస్దీప్ తెలిపారు. ఇప్పుడు వారే తన వద్దకువచ్చి తామూ ట్రంప్ వైపే నిలబడతామని చెబుతున్నారన్నారు. బైడెన్ అసమర్థత ట్రంప్‌తో చర్చలోనే బయటపడిందని విమర్శించారు. ద్రవ్యోల్బణం, అక్రమ వలసలు, నేరాలు వంటి అనేక సమస్యలను అమెరికా ఎదుర్కొంటోందన్నారు. విదేశాంగ విధానం పూర్తిగా బలహీనపడిందని.. ప్రపంచ వేదికపై అమెరికా నాయకత్వం కరవైందని ఆరోపించారు. ఇవన్నీ బైడెన్ ఓటమికి కారణంగా నిలుస్తాయన్నారు.

# వైకాపా పాలనతో రాష్ట్రం దివాలా.. డబ్బుల్లేని పరిస్థితి:

## ఏపీ సీఎం చంద్రబాబు



అనకాపల్లి: జులై 11. (తరణం బ్యూరో)భగవంతుడు ఇచ్చిన శక్తితో ప్రజల రుణం తీర్చుకుంటానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు నిలవాలి.. రాష్ట్రం నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు.అరాచకాలు చేసే వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా అనకాపల్లి జిల్లా దార్లపూడిలో పోలవరం ఎడమ కాలువను ఆయన పరిశీలించారు. అంతకుముందు దానికి సంబంధించిన ఫొటో ప్రదర్శనను తిలకించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాలువను పరిశీలించిన అనంతరం అక్కడి ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేస్తే ఈ జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రం నిలదొక్కుకునేందుకు తన బాధ్యతను నెరవేరుస్తానని చెప్పారు. వైకాపా పాలనతో రాష్ట్రం మొత్తం దివాలా తీసిందని.. డబ్బుల్లేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రధాని మోదీని కలిసి రాష్ట్ర పరిస్థితి వివరించినట్లు సీఎం తెలిపారు.పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారు"తెదేపా హయాంలోనే పోలవరం 72 శాతం పూర్తిచేశాం. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టును గోదావరిలో కలిపేసింది. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో ప్రతి ఎకరాకూ నీరందుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తికి రూ.800 కోట్లు ఖర్చవుతుంది. దీని ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది. టెండర్లు పిలిచి వీలైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తిచేస్తాం. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 2500 క్యూసెక్కుల నీటిని తీసుకురావొచ్చు. గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు రావాలి. ఈ జిల్లాకు సాగునీరందిస్తే నా జన్మ సార్థకం అవుతుంది.ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచుకున్నారుఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు వంశధార వరకు వెళ్తుంది. గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా నదులను అనుసంధానం చేయాలి. దాంతో రాష్ట్రంలో కరవు లేకుండా చేస్తాం. అనకాపల్లి జిల్లాలో 3 చక్కెర కర్మాగారాలను పడకేసే పరిస్థితికి తీసుకొచ్చారు. రైతులకు న్యాయం చేయడం ఎన్డీయే కూటమి కర్తవ్యం. అబద్ధాలు చెప్పే నేతల వ్యాఖ్యలు ఎప్పటికప్పుడు ఖండించాలి. కరడుగట్టిన ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచుకున్నారు. ప్రజల భూములన్నీ కొట్టేయాలనుకున్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తున్నాం.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం" అని చంద్రబాబు వివరించారు

# గత ఐదేళ్ల విధ్వంసంతో పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారు:

## సీఎం చంద్రబాబు



అమరావతి జులై 11. (తరణం బ్యూరో): ఏపీ పునర్నిర్మాణం కోసం ఓ లక్ష్యంతో పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. "గత ప్రభుత్వం నిర్వాకాలు ఇప్పుడు పెద్ద సవాల్‌గా మారాయి.రాష్ట్ర పునర్నిర్మాణ మిషన్‌లో అందరి మద్దతు అవసరం. పౌరులకు సమాచారం అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. బుధవారం జరిపిన బీపీసీఎల్, విన్‌సాఫ్ట్ సమావేశాల కారణంగా ఉపాధి కల్పనకు బీజం పడనుంది. పెద్దఎత్తున పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుంది.గత ఐదేళ్ల విధ్వంసంలో పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఇది ప్రభావం చూపింది. ఇప్పుడు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పొందడం చాలా కీలకం. పెట్టుబడిదారులకు మన రాష్ట్రం సురక్షితమైన గమ్యస్థానమని భరోసా ఇవ్వాలి. దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా కృషి చేస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

# ఉచిత ఇసుక పాలసీ విధానం ఏపీ ప్రజలకు ఓ వరం.

## టిడిపి నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప హర్షం.



మదనపల్లె జులై 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీ విధానం రాష్ట్ర ప్రజలకు ఓ వరమని టిడిపి సాంస్కృతిక కళల విభాగం జిల్లా నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం అవలంబించిన ఇసుక విధానంతో సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి ఉండేదన్నారు. తద్వారా భవన నిర్మాణ కార్మికులు,దినసరి కూలీల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు.వీటిని అన్నింటిని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లను నిర్మించు కునేందుకు ప్రజలకు

ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారని, అదే ప్రకారం అధికారంలోకి వచ్చిన నెలలోపే ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి హామీని నిలబెట్టు కున్నారన్నారు. దీంతో ఇళ్లను నిర్మించుకోవాలనే పేద ప్రజలు,భవన నిర్మాణ కార్మికుల జీవితాల్లో ఆనందం వెల్లివిరి సిందన్నారు. ఉచిత ఇసుక పాలసీ ద్వారా ప్రజలు, భవన నిర్మాణ రంగం తిరిగి పుంజు కోవడం తో పాటు కార్మికులకు వరమిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇతర మంత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేశారు.

# టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రాజు ను కలిసిన అరుణ్ తేజ.

### తెలుగుయువత సభ్యుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేసి సమస్యలు పరిష్కరించాలని వినతి.



మదనపల్లి జులై 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రాజు ను మర్యాద పూర్వకంగా కలసి గత్ వైయస్సార్సీపీ ప్రభుత్వం లో మదనపల్లి తెలుగు యువత సభ్యులు పైన పెట్టిన అక్రమ కేసులు మరియు పలు సమస్యలని జిల్లా అధ్యక్షులకు వివరించడం జరిగిందని మదనపల్లి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు అరుణ్ తేజ పేర్కొన్నారు. ఈ విషయం పైనే రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ను కలసి అక్రమ కేసులు ఎత్తి వేయాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. తెలుగు దేశం పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలు చేపట్టడం లో తెలుగు యువత ఎల్లప్పుడూ ముందుంటుంద న్నారు. అక్రమ కేసుల వలన తెలుగు యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని కావున విశాల దృక్పథంతో అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు

# నేడు మండలంలో పర్యటించనున్న సుగవాసి



ఒంటిమిట్ట జూలై 11 తరణం విలేఖరి రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం శుక్రవారం ఒంటిమిట్ట మండలంలో పర్యటించనున్నారని ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డ, ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు తెలిపారు. వారు గురువారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు సాలాబాద్ గ్రామపంచాయతీలోనూ, 11 గంటలకు నడింపల్లి గ్రామపంచాయతీ లోను, చింతరాజు పల్లి గ్రామపంచాయతీలో 12 గంటలకు కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. చింతరాజు పల్లెలో భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోనరాజు పల్లి గ్రామపంచాయతీలో మూడు గంటలకు, మంటపంపల్లి గ్రామపంచాయతీలో నాలుగు గంటలకు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు , 5..30. గంటలకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామ కళ్యాణోత్సవం దగ్గర ముకుంద ఆశ్రమం మరియు రైల్వే స్టేషన్ దగ్గర అక్రమ కట్టడాలను పరిశీలించడం జరుగుతుందన్నారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా వారు కోరారు.

# షేక్ అబ్దుల్లాకు సేవా రత్న అవార్డు

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట.జూలై. 11(తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణానికి చెందిన గొప్ప సేవా సంఘుసంస్కర్త వివిధ స్వచ్ఛంద సంస్థలో పనిచేసినటువంటి వ్యక్తి రాజంపేటకు అందరికి సుపరిచితులు అయిన షేక్ అబ్దుల్లా సేవలకు మెచ్చి లైన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట మరియు విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆయనకు సేవా రత్న అవార్డును ఇవ్వడం జరిగిందని విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడుఅన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో లైన్స్ క్లబ్,మానవతా స్వచ్ఛంద సంస్థ, హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ లో పనిచేస్తూ నిత్యం ప్రజలకు ఏదో ఒక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ వస్తున్న వ్యక్తి షేక్ అబ్దుల్లా అని అన్నారు. వారికి లైన్స్ క్లబ్ పూర్వ గవర్నరైన భయ్యా రవికుమార్, చిన్నపరెడ్డి చంద్ర ప్రకాష్ ఇతర లైన్స్ క్లబ్ సభ్యులతో కలిసి వారికి ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గంగనపల్లి వెంకటరమణ వారికి ఒక ప్రశంసా పత్రము అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు పిడికిటి నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం రాజు, పెనిగలుపాటి చంద్ర, మాజీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు నాసరుద్దీన్, సంబావు వెంకటరమణ, కృష్ణ కుమార్, నరసింహరాజు, పిడికిటి సంతోష్, నరసింహ లక్ష్మీనారాయణ, రామచంద్ర రాజు, డాక్టర్ బాలరాజు, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భూగర్భ జలాలు పెంచే విధంగా కొత్త పథకాలు ప్రణాళిక తయారు చేయండి.

### కలెక్టర్ ఆనంద్







నెల్లూరు జూలై 11(తరణం బ్యూరో )జిల్లాలో భూగర్భ జలాలు పెంచే విధంగా కొత్త పథకాలకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కేంద్ర భూగర్భ జలమండలి ఆధ్వర్యంలో టైర్ త్రీ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే చెక్ డ్యాములు, వాటర్ షేడ్స్ ఎక్కువ స్థాయిలో భూగర్భ జలాలు నిలవలు ఉండే విధంగా డిజైన్లు తయారు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా శాఖ చేపట్టే పనులు భూగర్భ జలాలు పెరిగే విధంగా సాంకేతిక అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్లానింగ్ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించి రబీ, ఖరీఫ్ సీజన్లలో సాగునీరు వినియోగించుకునే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని ఆయన సూచించారు. కేంద్రీయ భూగర్భ జల మండలి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు .ముందుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితులను తెలియజేసే ఫోటో ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈకార్యక్రమంలో కేంద్ర భూగర్భ జలమండలి డిప్యూటీ డైరెక్టర్ జి. కృష్ణమూర్తి, కేంద్ర భూగర్భ జల శాఖ శాస్త్రవేత్త రవికుమార్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసులు, డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్, జిల్లా జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్. శోభన్ బాబు, వ్యవసాయ, ఉద్యానవన, డ్వామా, డి.ఆర్.డి.ఎ, ఏపీ మైక్రో ఇరిగేషన్ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంథాలయానికి ప్రఖ్యాత రచయిత డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి గ్రందాలు సమర్పణ.



మదనపల్లి జులై 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె స్థానిక శాఖ గ్రంథాలయ భవనంలో గ్రంథాలయ అధికారిని వసంత కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రఖ్యాత పద్య కవి, బహు గ్రంథకర్త, ప్రొద్దుటూరు కు చెందిన శిశు వైద్య నిపుణులు డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి గ్రంథములు విశ్రాంత బ్యాంకు మేనేజర్ వై. శ్రీనివాసులు రెడ్డి, ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు మరియు ప్రఖ్యాత పద్య కవి పండిత వాసా కృష్ణమూర్తి ల చేతుల మీదుగా లైబ్రేరియన్ వసంత కుమారి కి అందజేయడం జరిగింది. గురువారం లైబ్రరేరియన్ వసంత కుమారి మాట్లాడుతూ ప్రజా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో జరుగుతున్న సాహిత్య సేవలను కొనియాడారు. కథా నవలా రచయిత టీ.ఎస్.ఏ కృష్ణమూర్తి, డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి లు ప్రచు రించిన 45 గ్రందాలను గురించి సబికులకు వివరిస్తూ శిశు వైద్యులుగా సామాజిక సేవలను, సాహితీవేత్తగా ఆవిరల కృషిని గూర్చి ప్రసంగించారు.అలాగే కర్పూర వసంత రాయలు, పుట్టపర్తి నారాయణాచార్యుల జీవితం, కవిత్వం వ్యక్తిత్వం, వజ్రాలగ్గం,మీరా భజనలు, విద్యార్థి వ్యాకరణం,దువ్వూరిరామిరెడ్డి కవిత్వం– వ్యక్తిత్వం,అశ్రు గీతి,ద్రౌపతిఒక ప్రతి,రేనాటి పలుకుబడులు,దువ్వూరి రామిరెడ్డి కావ్య విశ్లేషణఒక ప్రతి,శ్రీనాథుని చాటువులు, శ్రీనాథుని చాటువుల్లో నానా వర్ణ వనితా వర్ణనం కవితా వైదగ్ధ్యం,తుషార ప్రతిమ, పిల్లల ఆరోగ్యం మానసిక సమస్యలు, యు ఐ అండ్ లవ్, కిట్స్ కవితవైభవం,శృంగార తిలకం, ప్రభాకరోదా హరణము తదితర గ్రంధాలను లైబ్రరేరియన్ వసంత కుమారికి అందజేయడం జరిగింది. దేవ దేవుడు, శ్రీకృష్ణ భగవానుడు, గ్రంథాన్ని ప్రత్యేకంగా శ్రీనివాసులు రెడ్డి లైబ్రరీకి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కొడవటి ప్రభాకర్, గనముక్కల శ్రీధర్, ఎన్. శ్రీనివాసులు నాయుడు, ఆనంద రెడ్డి, బండి రెడ్డప్ప, నాట్యాచారిని సరస్వతి పుర ప్రముఖులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది శిరీష, జయమ్మ మరియు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో అందుతున్న సేవలపై ఆకస్మిక తనిఖీ.

### రామసముద్రం మండల పర్యటన లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా.





మదనపల్లి జులై 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలం లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సచివాలయాలను వాటి ద్వారా అందుతున్న సేవలపైన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే మండల పర్యటన లో భాగంగా సచివాలమాలను సందర్శించి అందులో ప్రజలకు అందిస్తున్న సేవలపై అరా తీశారు. ప్రజల అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఆలా జరగని పక్షం లో ఆలస్యానికి కారణాలు తెలపాలన్నారు. పౌర సేవలకు గాను అవినీతి కి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతే కాకుండా తాగు నీరు, విధి దీపాలు, పారిశుద్యం, రైతాంగ సమస్యలు, రెవెన్యూ సమస్యలు, ఆరోగ్య వైద్య సేవలపైన క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్య వేక్షించాలన్నారు. అలాగే రికార్డులు సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అదే క్రమంలో రామసముద్రం మండలం గొల్లపల్లి నందు గంగజాతర ను పురస్కరించుకొని స్థానిక ప్రజల ఆహ్వానం మేరకు గురువారం జరిగిన జాతర ప్రత్యేక పూజా కార్య క్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ వారి చల్లని ఆశీస్సులతో ప్రజల సకాలంలో వర్షాలు కురిసి, పాడి పంటలతో సుఖ సంతోషాలతో వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అమ్మ వారి భక్తులు పాల్గొన్నారు.

# జూలై 29,30,31 జరగబోవు రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయండి.

**రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి.**
**టమోట ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి,**
**పాడి రైతులను ఆదుకోవాలి.**
**రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు**
**ఏ రామానాయుడు.**

మదనపల్లి జులై 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జూలై 29,30,31 తేదీన జరగబోవు రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని నేడు ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ నందు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు మాట్లాడుతూ ఈ సమావేశాలలో రాష్ట్ర వ్యాప్తంగా రైతన్న ఎదుర్కొన్నటువంటి సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలు తీసుకోబోతున్నా మన్నారు. వ్యవసాయ సంక్షోభానికి మూల కారణాలను విశ్లేషించి రైతులను ఋణగ్రస్తులు కాకుండా కాపాడాలని, ఉచిత విద్యుత్ కు మంగళం పాడే విద్యుత్ బిల్లును రద్దు చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని, కౌలు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న నీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ మదనపల్లి లో టమోట ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, పాడి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు



వ్యవసాయానికి నీరు అందించాలని, మదనపల్లి ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా అభిరుద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాకార్యదర్శి కార్యదర్శి వగ్గిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వర్షధారిత పంటలు పైన రైతాంగం ఎక్కువ ఆధారపడి జీవనం కొన సాగిస్తున్నారని,గత మూడు సంవత్సరాలుగా అతివృష్టి అనావృష్టి వల్ల రైతాంగం నష్టపోయిన పంటకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణప్ప,సాంబ శివ,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి, రెడ్డి,రవి,రెడ్డెప్ప లు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే.

**పు త్తా .కృష్ణ చైతన్య రెడ్డి**





కమలాపురం, జులై 11(తరణం విలేఖరి)కమలాపురం నియోజవర్గం, లోనివీ.ఎన్.పల్లె మండలంలోనిఅనిమెల పంచాయతీ ఎర్రబల్లి వద్ద నూతన ఇసుకరీచ్ ను నిరుపేద ఇంటి లబ్ధిదారులకు ఉచిత ఇసుకను బుధవారంఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ప్రారంభించారు. ముందుగా సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోయువనాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి,టీడీపీ నాయకులు కార్యకర్త లు పాల్గొన్నారు.

# బోగస్ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఎస్ డిహెచ్ఆర్,శ్రీవీరభద్ర డిగ్రీ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలి

**-విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా సెల్ఫ్ సెంటర్ పేరుతో శ్రీ వీరభద్ర డిగ్రీ కళాశాల యాజమాన్యం.**
**-యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ రఘునాథ రెడ్డికి వినతి పత్రం అందజేసిన పిడిఎస్ యు నాయకులు.**

కడప, చిన్న చౌక్, జులై -11-(తరణం విలేఖరి)-అన్నమయ్యజిల్లా రాయచోటి పట్టణంలోని ఎస్ డిహెచ్ఆర్ ప్రైవేట్ డిగ్రీ కళాశాల మరియు సుండుపల్లె శ్రీ వీరభద్ర డిగ్రీ కళాశాలల యాజమాన్యం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసగిస్తున్నారని విచారణ జరిపి ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలాగే గత వైసిపి ప్రభుత్వంలో కొనసాగిన విశ్వవిద్యాలయ ఉపకులపతి చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యల అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ గురువారం నాడు యోగివేమన విశ్వవిద్యాలయంలో ఇంచార్జి రిజిస్ట్రార్ రఘునాథ్ రెడ్డిని ఆయన ఛాంబర్ లోపి డి ఎస్ యు నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ రాయచోటి, సుండుపల్లెలలో తమ ఎస్ డి హెచ్ ఆర్,శ్రీ వీరభద్ర డిగ్రీ కళాశాలలు ఒకేయాజమాన్యంకింద సుండుపల్లెలో తమ డిగ్రీ కళాశాల ఉందనిచెప్పి సెల్ఫ్ సెంటర్ లో అడ్మిషన్స్ పెట్టి పాస్ చేస్తామనిచెప్పి విద్యార్థులకు చదువులు చెప్పకుండా ఇలా లక్కిరెడ్డిపల్లె, రామాపురం, సంబేపల్లి, చిన్నమండెం, గాలివీడు ప్రాంతాలకుచెందిన విద్యార్థులను రాయచోటిలో తమ విద్యాసంస్థలో చేర్చుకోకుండా మరోవిద్యాసంస్థ అయినటువంటి సుండుపల్లెలోని శ్రీ వీరభద్ర డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లుపెట్టి తరగతులు నిర్వహించకుండా మోసగిస్తున్నారని కేవలం యూనివర్సిటీ




అధికారులు వచ్చినప్పుడు ఫ్యాకల్టీని మరియు విద్యార్థులను అప్పుడు రమ్మనిచెప్తారని ఇది యూనివర్సిటీ కనుసున్నలలోనే నడుస్తున్నది అన్నారు. ఎందుకంటే వాళ్లు వైసిపి అనుచరులుగనుక యూనివర్సిటీ అధికారులు కూడా వారికే వత్తాసు పలుకుతున్నారన్నారు. అదేవిధంగా గత వైకాపా ప్రభుత్వంలో నియమించబడిన యోగి వేమన విశ్వవిద్యాలయం వి సి.చింతా సుధాకర్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యలు మాజీ ముఖ్యమంత్రి బామ్మర్ది ఈసీ సురేంద్ర నాథ్ రెడ్డి అండతో యోగివేమన ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా రోస్టర్ పద్ధతి పాటించకుండా ఔట్సోర్సింగ్ పోస్టు లక్షలాది రూపాయలు డబ్బులు దండుకొని నియమించారని, వారికి నిరుద్యోగుల ఉసురు తగులుతుందని వారు హెచ్చరించారు. ఇప్పటికే ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు అన్నమయ్య జిల్లా నాయకుడు ముబారక్ భాష,పిడియస్ యు నాయకులు వెంకటేష్,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి నాథుడికి ప్రత్యేక పూజలు





నెల్లూరు జులై 11(తరణం బ్యూరో )సైదాపురంలో కొలువై ఉన్న సాయి మందిరంలో గురువారం సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని బాబాను దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉభయ దాతలుగా సునీల్ కుమార్ రెడ్డి,ఆవుల నారాయణమ్మ, ఆదుర్తి సత్యభామ వ్యవహరించారు.

# ప్రజలు వ్యాధి బారిన పడకుండా వైద్య సేవలు..

**వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**
**డాక్టర్ జనార్ధన్**

నెల్లూరు జూలై 11(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని తోకలపూడి గ్రామంలో డయేరియా వ్యాప్తి చెందడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు.. ఈ మేరకు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు.సైదాపురం మండలంలోని తోకలపూడి గ్రామంలో డయేరియా వ్యాప్తి చెందడంతో వైద్యులుఅప్రమత్తమయ్యారు. గ్రామానికి చెందిన పలువురు రోగాల బారిన పడడంతో సైదాపురంలోనిప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జనార్ధన్, సిబ్బందితో కలిసి గ్రామంలో వైద్య శిబిరంఏర్పాటు చేశారు. వ్యాధి భారిన పడిన వారికి వైద్య సేవలు అందించారు. మందులుఅందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ... వర్షాకాలం వస్తోందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని




సూచించారు.మూడు రోజుల పాటు గ్రామంలో వైద్యశిబిరం నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఈ వైద్యశిబిరంలో వైద్య సిబ్బంది ఉండి వైద్యసేవలు అందిస్తున్నారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన ఎంపీపీ వీర నారాయణ రెడ్డి



బ్రహ్మంగారి మఠం, జులై 11(తరణం విలేఖరి) : ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారిగా తన సొంత మండలం బ్రహ్మంగారి మఠం మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను ఎంపీపీ వీర నారాయణ రెడ్డి ఘనంగా ఆహ్వానించి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను తన కార్యాలయానికి ఆహ్వానించి తన సీట్లో ఎమ్మెల్యేను కూర్చోబెట్టి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలను ఎమ్మెల్యేకు పరిచయం చేపించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, యస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి, మండలములోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవర్యాలీ

**-డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి**

పెండ్లిమర్రి జూలై 11 తరణం విలేకరినంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవము సందర్భంగా రాలీ నిర్వహించారు .ప్రజలకు చిన్న కుటుంబ యొక్క ఆవశ్యకత గురించి తెలిపి అవగహానా కల్పించారు , కుటుంబ నియంత్రణ తాత్కాలిక , శాస్విత కుటుంబ నియంత్రణ పద్ధతులు గురించి తెలియ పరిచారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రాజశేఖర్,రామ ప్రతాప్ ఎమ్ పి హెచ్ ఇ ఒ, మార్గరేట్ పి హెచ్ ఎన్ ఫార్మసిస్ట్ లక్ష్మి నీరజ ,ఎ ఎన్ ఎమ్ స్వరూప, కుమారి రేవతి, రజని , ఎల్ టీ రేష్మా షాకీరా ఆశా సుబ్బలక్ష్మి పాల్గొన్నారు



# వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన సదస్సు



(విశాఖపట్నం.జూలై11,తరణం ప్రతినిధి)డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు అర్థశాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. విజయబాబు మాట్లాడుతూ అభిలష ణీయ జనాభా యొక్క ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పోస్టర్ ప్రదర్శన మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రపంచ జనాభా అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలలో విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ,అకడ మిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. శ్రావణ్ కుమార్,ఐ.క్యు.ఎ.సి కోఆర్డినేటర్ డాక్టర్ కె. రవిబాబు,అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్ లక్ష్మి,ఎన్.ఆర్.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.ఎల్.రూప వాణి, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి పి ధనలక్ష్మి, డాక్టర్ కె. సుభాషిణి,బి. రాజారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.లక్ష్మి మరియు ఇతర అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

**జి సి డి ఓ రాధని సస్పెండ్ చేయాలి**

**జి సి డి ఓ వ్యవహరించిన తీరుపై విద్యాశాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తా**

**టి ఎన్ ఎస్ ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్**



రాజంపేట.జూలై. 11(తరణం ప్రతినిధి)అనునిత్యం సమస్యలతో కొట్టుమిట్టలాడుతున్న వీరబల్లి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జి సి డి ఓ అధికారి రాధను సస్పెండ్ చేయాలని, అక్కడ నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నామని తల్లిదండ్రులచే అందిన సమాచారం మేరకు జిల్లాస్థాయి అధికారి జి సి డి ఓ కి ఫోన్ ద్వారా సమాచారం అందించి వివరణ అడగగా అదే పాఠశాలలో పనిచేస్తున్న " అకౌంటెంట్ భర్తచే ఫోన్ కాల్ చేయించి బెదిరించారని కలెక్టర్ దృష్టికి మీడియా పరంగా తెలియజేయడంజరుగుతుందన్నారు. సమస్యలపై స్పందించమంటే జిల్లాస్థాయి అధికారులే బెదిరింపులకు పాల్పడితే పరిస్థితి ఎంతకు దిగజారుతుందో ఒకసారి ఆలోచించాలని కలెక్టర్ కి విజ్ఞప్తి విజ్ఞప్తి చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఎస్.ఎం.ఎస్ నిధులు 3,19,000/.రూపాయలు పాఠశాల అభివృద్ధి కొరకు మంజూరైయినప్పటికీ,ఇప్పటివరకు ఆ నిధులను ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు.విడుదలైన నిధుల జాప్యంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాస్థాయి అధికారి జి సి డి ఓ , స్థానిక మండల విద్యాశాఖ అధికారి మరియు ఉన్నత స్థాయి అధికారులు ఆ నిధులను ఇంతవరకు ఎందుకు సక్రమంగా వినియోగించలేదో సమాధానం చెప్పాలన్నారు.అదేవిధంగా పాఠశాల నందు సక్రమంగా మెనూ ప్రకారం కాకుండా సమయానికి ఏర్పాటు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని,అంతేకాకుండా వంటకు వాడే ఆయిల్ సైతం క్వాలిటీ లేదన్నారు.తక్షణమే కస్తూర్బా పాఠశాలల సమస్యలపై జిల్లా స్థాయి కమిటీ వేసి,నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోనీ జి సి డి ఓ రాధ ని సస్పెండ్ చేయాలన్నారు.కేజీబీవీలో జరుగుతున్న విషయాలుపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని కోరారు.

# వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు



(అనకాపల్లి.జూలై11,తరణం ప్రతినిధి)జగన్నాథ స్వామి నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి పేర్కొన్నారు.జగన్నాథుని తొలి రథయాత్ర ఈ నెల 7న ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే.కాగా స్వామివారి నవరాత్రి ఉత్సవాలను స్థానిక గూడ్స్ షెడ్ వద్ద ఉన్న ఇంద్రద్యుమ్న హాలులో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. కాగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన గురువారం ఆలయంలో జగన్నాథుడు వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. స్వామివారిని వీక్షించి భక్తులు తరించారు. కాగా ఉదయం ఆలయంలో స్వామి వారిని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ అధికారులు, ఆలయ ఉత్సవ కమిటీ డైరెక్టర్లు బండ రాజేష్, అనకాపల్లి మోహన్ రావు, బొడ్డేడ వెంకట చలపతిరావు, కాండ్రేగుల వెంకట వీరప్పారావు, బుగత కోటేశ్వరరావు, యల్లమల్లి ధనలక్ష్మి, బుద్ధ లక్ష్మీ అప్పారావు, శరగడం కృష్ణ లు దర్శించుకున్నాను ఆలయంలో జగన్నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కొత్త పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు

**-జిల్లా స్థాయి సమీక్షా సమావేశం**

**-సమస్యల పరిష్కారం కొరకు ఎంపీ ఆఫీసులో నెలకొల్పిన పరిశ్రమల డెస్క్**

**-ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**-హాజరైన జిల్లా మంత్రి కొలుసు పార్థసారథి**





ఏలూరు జూలై 11 (తరణం ప్రతినిధి) గురువారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీ ఆహ్వానం మేరకు సమీక్షా సమావేశానికి జిల్లా మంత్రి కొలుసు పార్థసారథి , ఎమ్మెల్యేలు హాజరైనారు.ఈ సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ..గత 5 సంవత్సరాలుగా పరిశ్రమల పై జిల్లాలో సమీక్షా సమావేశాలు జరపకపోవటం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కొల్లేరు సరస్సు సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాంటూరు పరిధిలో పరిశ్రమలు ఏర్పాటుకు తగు అనుమతులు సాదిస్తానన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, పొల్యూషన్ లేని గ్రీన్ జోన్ పరిశ్రమల ఏర్పాటు చేయండి అని అన్నారు. పరిశ్రమలు ఎక్కువ సంఖ్యలో రావాలి అని నూతన పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి మద్దత్తునిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొత్త పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని ఆదేశించారు. సెప్టెంబరు నెల నుండి ఏలూరు శాంతినగర్ 6వ,రోడ్ లో ఉన్న తమ కార్యాలయంలో ప్రతివారం జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. నూతనంగా పరిశ్రమలు నెలకొల్పేవారు, పారిశ్రామిక రంగానికి చెందిన వారు తమ సమస్యలను ఎంపీ ఆఫీసులో నెలకొల్పిన పరిశ్రమల డెస్క్ వద్ద అందచేయాలన్నారు. ప్రస్తుతం నూతన పరిశ్రమల ఏర్పాటు వ్యయంలో 1 శాతం కార్మిక సెస్సు విధిస్తున్నారని, అది భవనాల నిర్మాణ వ్యయంపై మాత్రమే వేయాలని , విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తొలగించాలని, రోడ్లు నిర్మించాలని పరిశ్రమల యజమానులు కోరగా అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటు బాధ్యతలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తన మీద ఉంచారని అన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి , రాష్ట్ర హౌసింగ్, ఐ అండ్ పి ర్ మంత్రి పార్థసారథి , ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య , ఉంగుటూరు ఎమ్మెల్యే పి ధర్మరాజు , పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, ఏలూరు జోనల్ మేనేజర్, ఏ పి ఐ ఐ సి అసిస్టెంట్ డైరెక్టర్తో పాటు పరిశ్రమలు, పర్యావరణం అండ్ కార్మిక శాఖ అధికారులు హాజరయ్యారు.

# గండి వీరాంజనేయ స్వామి వారి హుండీల లెక్కింపు

**-ఆలయ సహాయ కమిషనర్**

**-ఆలయ కార్యనిర్వహణాధికారి**



చక్రాయిపేట జులై 11 (తరణం విలేకరి)వైయస్సార్ కడప జిల్లా చక్రాయపేట మండలంలో ని మారల మడక గ్రామం నందు వెలసిన గండి శ్రీ వీరాంజనేయ స్వామివారి హుండీల లెక్కింపు చేశామనిఆలయ సహాయ కమిషనర్ ,ఆలయ కార్యనిర్వహణాధికారులు అన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు లెక్కించడమైనది అని ఆలయములో వున్న ఏడు 7 హుండీలను తెరచి లెక్కించగా అందులో నగదు మొత్తము రూ.23,87,867/- లు వచ్చినది అని 110 అమెరికన్ డాలర్లు , 1/2,1/4 కోవైట్ దినార్లు వచ్చాయని ఈ మొత్తము 105 రోజులకు గాను వచ్చినది అని అన్నారు.ఈ హుండీల లెక్కింపు కు పర్యవేక్షణ కడప దేవదాయశాఖ ఇన్ స్పెక్టర్ ఎస్. జనార్ధన్ . బందోబస్తు నిమిత్తము ఆర్కె వ్యాలీ పోలిసు , చక్రాయపేట ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది హాజరైనారు.

# శ్రీ గౌరీ గ్రంథాలయంలో 12,న టైలరింగ్,బ్యూటీషియన్, కంప్యూటర్ శిక్షణా తరగతులు

**ముఖ్య అతిథి ఎమ్మెల్యే కొణతాల**

**..కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ**



(అనకాపల్లి. జూలై 11,తరణం ప్రతినిధి)నిరుద్యోగులకు శిక్షణా కేంద్రం, ఉపాధి కల్పనకు దిక్సూచి,81 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయంలో జన శిక్షణా సంస్థాన్ సహకారంతో టైలరింగ్, బ్యూటీషియన్ (బ్యూటీ కేర్), డేటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్) శిక్షణా తరగతులు ఈ నెల 12న శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయని గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా తరగతులను శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభిస్తారన్నారు. శిక్షణా తరగతులు ప్రారంభం అనంతరం 2023 డిసెంబర్ నుంచి 2024 ఫిబ్రవరి వరకు జరిగిన టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ విభాగాల్లో శిక్షణ పొందిన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణకు హాజరు కాదలచిన వారు శ్రీ గౌరీ గ్రంథాలయంలో పేర్లు నమోదు చేయించుకుని ఆధార్ కార్డు, ఒక పాస్ ఫోటో అందజేయాలన్నారు. బయోమెట్రిక్ హాజరుతో జరుగు ఒకొక్క కోర్సు శిక్షణ కాలం మూడు నెలలు. శిక్షణ పూర్తైన అనంతరం సర్టిఫికేట్లు అందజేస్తామని కాండ్రేగుల వెంకటరమణ వెల్లడించారు. పూర్తి వివరాలకు 92471 66511, 92471 87355 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏంబ్బిసీ చైర్మన్ జేర్రిపాటి జైపాల్ కు సన్మానం..బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో

శేరిలింంపల్లి, జూలై 11(తరణం ప్రతినిధి):ప్రముఖ సీనియర్ నాయకుడు పీజేఆర్ ప్రియ శిష్యుడు బిసి ఉద్యమ నాయకుడు జెర్రీ జైపాల్ ని ఏమ్ బిసి చైర్మన్ నియమించిన సందర్భంగా జై బిసి ఐక్యవేదిక ద్వారా ఘన సన్మానంశేరిలింగంపల్లి బీసీ నాయకుడు జేరి పార్టీ జైపాల్ ని ఏమ్ బీసీ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జె బి సి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింంపల్లి బిసి ఐక్యవేదిక అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, బి.కృష్ణ ఆధ్వర్యంలో జైపాల్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీని వీడకుండా సుదీర్ఘకాలం నీతి నిజాయితీతో పార్టీలోనే ఉంటూ ఆటుపోట్లను తట్టుకొని నిలిచిన ఏకైక నాయకుడు జేరి పాటీ జైపాల్ సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ చైర్మన్ గా నియమించి నందుకు రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపు చున్నము. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం కల్పించడానికి సిద్ధంగా ఉందని ఇకముందు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల కు ప్రాధాన్యత ఉంటుందని అదే రకంగా బీసీల సమస్యలు ముఖ్యంగా గొర్ల పంపిణీ, మత్స్యకారుల, పద్మశాలీల, విశ్వబ్రాహ్మణుల, సమస్య సుమారుగా సగానికి పైగా ఉన్న బీసీల సమస్యలు తీర్చడానికి మీ వెంట నేనుంటాను ప్రభుత్వానికి సిఫార్సు చేయటానికి సిద్ధంగా ఉన్నా నేను తెలియజేసారు. బీసీ కులాలకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా చూస్తానని మీకు అర్ధరాత్రి అయినా ఎప్పుడైనా బీసీల సమస్యలు అర్థం చేసుకొని మీ వెంట ఉంటూ ప్రభుత్వానికి సిఫారు చేయగలనని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జై బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్..తమ సందేశంలో జెర్రిపాటి జైపాల్ ని నియమించడం సంతోషదాయ కం మా బీసీల సమస్యలు అన్ని 22 కులాలు ఉ న్నాయి. బీసీలు ముఖ్యంగా ఎంబిసిలు ఎదుర్కొంటున్న సమస్యలు మీకన్నీ తెలుసు గొర్ల పంపిణీలో డిపాజిట్ చేసిన వాళ్లకు న్యాయం చేయాలని అదే రకంగా బీసీ సమస్యలు ఏవి ఉన్నా మీ దృష్టికి తీసుకొని వస్తాం ప్రతి బీసీ కులంలో కూడా ఏదో ఒక సమస్యతో వెనుకబడిన ఈ పేదలు సతమవుతున్నారు. మీరు సహాయ సహకారంగా ప్రభుత్వం దగ్గరికి తీసుకెళ్లి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. 54 శాతం ఉన్న బీసీలకు అనేక సమస్యలు ఉన్నవి బీసీల జనగణన లోకల్ బాడీ ఎన్నికల్లో రిజర్వేషన్ 54 శాతం ఇవ్వాలని నిరుద్యోగ సమస్యలు కొట్టు మిట్టాడుతున్న యువతను యువతి యువకులను ఉద్యోగాలు భర్తీ చేస్తూ ఉపాధి కల్పనలో కూడా ఉద్యోగాలు వచ్చేట్లు ప్రభుత్వానికి మీరు సిఫారసు చేయాలని కోరారు. ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ..ముఖ్యంగా 122 బిసి కులాలు ఉన్న 54 శాతం బీసీలు ఉన్నను అధికారంలో వాటా లేక ఎన్నో సమస్యలు పెండింగ్ లో పడుతున్న సందర్భంగా చట్టసభల్లో మాకు రిజర్వేషన్ కావాలని అదేవిధంగా పేదలు ఎక్కువగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అధిక సంఖ్యలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. వాటిని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే ఉంటాం



దయచేసి మీరు మా సమస్యలను క్రోడీకరించి ప్రభుత్వానికి సిఫారసు చేయాలని సిఫారసులను అమలు జరిగేటట్టు చూడాలని కోరారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ గణన ద్వారా జనాభాను లెక్కించి దామాషా పద్ధతిలో రిజర్వేషన్ కల్పించాలని ఎస్సీ ఎస్టీ మాదిరిగా మాకు కూడా సరియైన పద్ధతిలో న్యాయం జరిగేటట్టు చూడాలని చైర్మన్ జెరిపాటి జైపాల్ ను కోరడం జరిగింది. శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ తమ సందేశంలో జైపాల్ సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ లో పని చేయడమే కాకుండా బీసీ ఉద్యమంలోనూ అదే రకంగా దాదాపుగా 20 ఏళ్ల పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయినందున జైపాల్ బీసీలకు న్యాయం చేస్తారని చేయాలని ఏ సమస్యలున్నా మేము మీ దృష్టికి తీసుకొని వస్తాము మాకు సహకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అన్ని సమస్యలు తీర్చాలని కోరారు. ముఖ్యంగా బీసీ కులాల జన గణన, నిరుద్యోగ సమస్య అదే రకంగా బీసీలకు ఉన్న ఈ పేదరిక నిర్మూలనలో చొరవ తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పేదరికం లేని తెలంగాణను సాధించాలని సామాజిక న్యాయమే ఏకైక లక్ష్యంగా చైర్మన్ జర్రిపాటి జైపాల్ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్, తో పాటు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ, కాంగ్రెస్ యూత్ లీడర్ కుమార్ యాదవ్, గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, అభిమానులు, కార్యకర్తలు, బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల హాస్టల్ నీటి సమస్యను పరిష్కరించలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం



శేరిలింగంపల్లి, జూలై 11 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ లో మయూరి నగర్ లో హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఆఫీస్ లో వినతి పత్రాన్ని అందజేశారు. మాదాపూర్ డివిజన్ పరిధిలో గోకుల్ ఫ్లాట్స్ లో ఉన్న మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల 400 మంది పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్నారు రోజు వారి వస్తున్న నీరు సరిపోవడం లేదు కావున పిల్లలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. నీటి కొరత వల్ల వారు సరిగా స్నానం చేయకపోవడం రోజు వారి కృత్యాలకు చాలా ఇబ్బంది పడుతున్నారు, తద్వారా విద్యార్థులకు అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉంది, ప్రతిరోజు అదనంగా నాలుగు ట్యాంకర్ల మంచినీటిని మానవతా దృక్పథంతో పంపించగలరని హెచ్ఎం డబ్ల్యు ఎస్ మయూరి నగర్ వాటర్ ఆఫీస్ లో హాఫీజ్ పేట్ సెక్షన్ మేనేజర్ పూర్ణేశ్వరి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి, ఎఐ ఎఫ్ డి వై నాయకులు యండి సుల్తానా బేగం, ఇస్లావత్ దశరథ్ నాయక్, గూడ లావణ్య, యండి రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# విఆర్వోలను రెవెన్యూలో విలినంపై అసెంబ్లీలో చర్చించాలి

## ఎమ్మెల్యే బొజ్జుకు వినతి పత్రం జేసి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు

ఖానాపూర్ జులై 11(తరణం బ్యూరో ) పాత పద్ధతిలోనే తెలంగాణ వీఆర్వోలను రెవెన్యూ కలపాలంటూ రాష్ట్ర జేఏసీ చైర్మన్ గోల్కొండ సతీష్ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా టీవీఆర్ వోలు జె.ఎ.సి.అద్వర్యములో ఖానాపూర్ శాశనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని రాష్ట్రఅధ్యక్షులు పడాల వెంకటేశ్వరరావు అన్నారు పూర్వపు వి.అర్.ఒ.లను రెవెన్యూ శాఖలోనే పునర్ నియామకములు చేయుటకు ప్రభుత్వ పరంగా చర్యలు తిసుకొవాలని, జి.ఒ.నెంబర్.121 ను ప్రభుత్వం రద్దుపరిచి,పాత సర్వీస్ పరమైన అంశలకు జరుగుతున్న నష్ట పదన్నొతులు లెకుండా నేటికి అన్ని కష్ట నష్టాలు ఎదుర్కుంటున్నమన్నారు పూర్వపు. 5700 ల మందిని తిరిగి రెవెన్యూ శాఖలొ పునర్ నియామకలు చెయుటకు ప్రభుత్వ పరము గా చర్యలు తిసుకొవాలని ఈ సమస్యను శాసనసభలో చర్చించాలని వినతి పత్రంలో కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ రెవిన్యూ వ్యవస్థ ను కక్ష పూరితంగా గత ప్రభుత్వం రద్దు చేసి ఇబ్బందులకు గురి చేసిందని వివరించారు ఈ కార్యక్రమం లో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పడాల వెంకటేశ్వర్ రావు తో పాటు చెట్టి శ్రీనివాస్ రావు. జేఏసీ నాయకులు వోల్లుల



గంగాధర్, సంఘర్తి నాగరాజు,, పి. రాజయ్య, ఓ. వెంకన్న, సర్తజ్, డి. నర్సయ్య, ఎం. రమేష్, పి. నర్సయ్య, ఎం. రాజేశ్వర్,ఎస్. సురేష్,బి. నర్సయ్య, వై. నరసయ్య తదితరులు పాల్గొన్నారు వినతి పత్రంపై ఎమ్మెల్యే బొజ్జి పటేల్ సానుకూలంగా స్పందించారని నాయకులన్నారు

# పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా భావించి అందరు మొక్కలను నాటాలి..

## జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, జూలై 11 (తరణం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి జోన్ యుబిడి సిబందితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చని తెలంగాణకు మనం ప్రతినబునాలన్నారు, వన మహోత్సవంలో అందరిని భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం ఏ.రేవంత్ రెడ్డి తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ సులోచన రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సియు విద్యార్థి శివ కుమార్ కి పది వేలు ఆర్థిక సహాయం.

## .గోదా నరేంద్ర యాదవ్

శేరిలిగంపల్లి, జూలై 11(తరణం ప్రతినిధి):సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ విద్యార్థి శివకుమార్ కి గోదా నరేందర్ యాదవ్ తన తల్లిదండ్రుల పేరిట పదివేల రూపాయలు విద్య అవసరాల నిమిత్తం బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా గోదా నరేందర్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సహాయం చేయడాన్ని ఒక మొక్కకు నీళ్లు పోసిన విధంగా భావించాలని అన్నాడు. ఆ మొక్క ఎదిగి చెట్టుగా మారి కొంతమందికి ఫల రూపంలో, నీడ రూపంలో ఇంకా ఎన్నో విధాలుగా సహాయ పడితే అంతకంటే గొప్ప ఇంకేముంటుంది ఈ సమాజంలో అని అన్నారు. ఈ సమాజంలో మనిషికి మనిషే సాయపడాలన్నారు. విద్యార్థి శివకుమార్ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..విద్యార్థులకు విద్యాదానం చేయడం గొప్ప గుణం అని అన్నారు. ఈ గొప్ప గుణం ఉన్న గోదా నరేందర్ యాదవ్ కి అభినందనలు తెలియజేశారు. ప్రతి ఏటా నేను నా తల్లిదండ్రులు పేరిట విద్యార్థులకు నా వంతు కృషి చేస్తూనే ఉన్నాను. నా మిత్రుడు గోదా నరేందర్ యాదవ్ కూడా ఇటువంటి సేవలు చేస్తున్నందున నాకు గర్వంగా ఉంది అని అన్నారు. విద్యార్థి శివకుమార్ ఈ అవకాశాన్ని



ఉపయోగించుకొని ఉన్నత చదువులు చదవాలని అన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. మీరు ఇచ్చిన ప్రోత్సాహంతో చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధిస్తానని సమాజానికి ఆదర్శంగా నిలుస్తానని అన్నారు. నాకు ఈ సహాయం చేసిన గోదా నరేందర్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మధు యాదవ్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ప్రవీణ్ కురుమ, విద్యార్థి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అను ఫర్నిచర్ షాప్ పురాతన భవనం పైన అనుమతులు లేని షెడ్డు..నిర్మాణం



శేరిలింగంపల్లి, జూలై 11 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో గల జిహెచ్ఎంసి ఆఫీసుకు కూత వేటు దూరంలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 40నుండి 50 సంవత్సరాల పాత పురాతన భవనం అను ఫర్నిచర్ అనే వ్యాపార సంస్థ అనుమతులు లేకుండా భవనము పైన భారీ షెడ్డు నిర్మిస్తున్నారు. ఇది చాలా పురాతనమైన భవనము, నిత్యము ఇందులో అమాయక ప్రజలు ఎంతో మంది వ్యాపారానికి వచ్చి తిరుగుతూ ఉంటారు వీరికి ఏదైనా ప్రమాదం జరిగినచో బాధ్యులు ఎవరు ముందే వర్షాకాలం ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నవి పాత పురాతన భవనములను తొలగించాలని, పరిశీలించి జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోసం ప్రజల పక్షాన కోరుతున్న మీ మిద్దెల మల్లారెడ్డి రెడ్డి

12.07_Thur-Tharanam 1-8.qxd 7/11/2024 8:12 PM Page 6



# మౌలిక వసతులు కల్పించాలని..జెడ్సీకి వినతి



శేరిలింగంపల్లి, జూలై 11 (తరణం ప్రతినిధి):జీహెచ్ఎంసీ వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్రెడ్డిని గచ్చిబౌలి కార్పొరే టర్ గంగాధర్ రెడ్డి కలిసి డివిజన్ లోని నల్లగండ్ల హుడాకాలనీ, నానక్ రామ్ గూడ, గౌలిదొడ్డి, కేశవనగర్, గోపన్ పల్లిలో భూగర్భ డ్రైనేజీ, సీసీరోడ్లు, మంచినీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం నల్లగండ్ల హుడాకాలనీలో గల కమ్యూనిటీ హాల్ మరమ్మతులు చేయించాలని, ఖాజాగూడలోని సాయి ఐశ్వర్య కాలనీలో ఉన్న పార్కు స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్కు, క్రీడా ప్రాంగణం, ప్రహరీగోడ, కేశవనగర్ లోని శ్మశానవాటిక అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం నల్లగండ్ల హుడా కాలనీ వాసులతో కలిసి జెడ్సీకి వినతి పత్రం అందజేశారు.

# హెచ్ సియు లో భేరి రామచందర్ యాదవ్ సమక్షంలో జులై 15న చలో హైదరాబాద్ పోస్టర్ విడుదల




శేరిలింగంపల్లి, జూలై 11 ( తరణం ప్రతినిధి):తెలంగాణ ఉద్యమ పోరాట నాయకుడు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో జూలై 15న సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్ని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాల మద్దతు తెలుపాలని కోరారు. తెలంగాణ బీసీ ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్ సమక్షంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఏఐఒబిసిఏస్ యి విద్యార్థి నాయకులు ప్రవీణ్, శివ కుమార్ యాదవ్, సురేష్, రాజు కలిసి యూనివర్సిటీలో జులై 15వ సెక్రటేరియట్ ముట్టడి చలో హైదరాబాద్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఇందులో మా డిమాండ్స్ ఏమంటేతక్షణమే సమగ్రకుల గణనా జరిపి స్థానిక సంస్థలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. గ్రూప్-2లో అదనంగా రెండు వేల ఉద్యోగాలను కలపాలి .అదేవిధంగా గ్రూప్-3లో కూడా మూడు వేల ఉద్యోగాలను కలపాలి. డీఎస్సీని వాయిదా వేసి మెగా డీఎస్సీ ద్వారా 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. తక్షణమే ప్రభుత్వము రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలి. అదేవిధంగా గ్రూప్ -1 లో 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను మెన్స్ కు ఎంపిక చేయాలి. ఈ డిమాండ్స్ కి మద్దతుగా జూలై 15 సెక్రటేరియట్ ముట్టడి విజయవంతం చేయగలరు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..అన్ని విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ విజేత సూపర్ మార్కెట్ సీజ్..స్పెషల్ టాస్క్ ఫోర్స్ డిఈ విశాలాక్షి

## విజేత సూపర్ మార్కెట్ అక్రమ నిర్మాణమును కూల్చివేతకు కోర్టు ఆదేశం

శేరిలింగంపల్లి, జూలై 11 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీలో విజేత సూపర్ మార్కెట్ ను గురువారం జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేశారు. కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని హై టెన్షన్ రహదారికి ఆనుకొని ఉన్న విజేత సూపర్ మార్కెట్ అక్రమ నిర్మాణమని, సదరు నిర్మాణాన్ని కూల్చివేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్ ను మూసి వేయించి సదురు భవనాన్ని సీజ్ చేశారు. శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ రాఘవేంద్ర కాలనీ హై టెన్షన్ రహదారిపై ఏర్పాటు చేసిన విజేత సూపర్ మార్కెట్నిర్మాణం అక్రమ నిర్మాణం అంటూ కుమార్ యాదవ్ అనే వ్యక్తి జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టును ఆశ్రయించాడు. కుమార్ యాదవ్ ఫిర్యాదు పై స్పందించిన కోర్టు సదరు నిర్మాణాన్ని కూల్చివేయాలని శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ను ఆదేశించింది. కోర్టు ఉత్తర్వులపై స్థల యజమాని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. కూల్చివేత ఉత్తర్వులపై సిటీ స్మాల్ కాసెస్ కోర్టు స్టేటస్కో ఇచ్చింది. కోర్టు ఇచ్చిన స్టేటస్ కో వేకెట్ కాగా, జిహెచ్ఎంసి అధికారులు సైతం సదరు అక్రమ నిర్మాణంపై రెండుసార్లు నోటీసులు జారీ చేశారు. చివరికి స్టేటస్ కో వేకేట్ కావడంతో శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ డిఈ విశాలాక్షి ఆధ్వర్యంలో గురువారం విజేత సూపర్ మార్కెట్ ను సీజ్ చేశారు.




# జర్నలిస్టుల పై పోలీసుల హేయమైన చర్య



శేరిలింగంపల్లి, జూలై 11 (తరణం ప్రతినిధి):ఓయులోజర్నలిస్టు ను అక్రమ అరెస్టును ఖండిస్తున్నాము: టీ యు డబ్ల్యూ జె ఉస్మానియా యూనివర్సిటీలో డి ఏస్ సి వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే. దానిని కవర్ చెయ్యడానికి వెళ్లిన జీ న్యూస్ జర్నలిస్టు శ్రీ చరణ్ ను పోలీసులు అరెస్టు చేయడం హేయనీయం. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరిస్తూ వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించుకొని పోలీసు స్టేషన్ లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమే. తెలంగాణలో మరోసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో లాగా పోలీస్ రాజ్యం వచ్చిందా అనే విధంగా పోలీసుల వ్యవహార శైలి ఉంది. పోలీసులు అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను వెంటనే విడిచిపెట్టాలి. పోలీసులపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి. భవిష్యత్తులో జర్నలిస్టుల పై పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడితే తప్పనిసరిగా ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నా టీ యు డబ్ల్యూ జె అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్, టీఈఎమ్ జె యు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిఎ.రమణ కుమార్, తదితరులు హెచ్చరించారు.

# పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయుడు కిషన్ ఉదారత

## 36 స్కూల్ బ్యాగుల పంపిణీ




ఖానాపూర్ జులై 11(తరణం బ్యూరో )ఖానాపూర్ మండలం లోని ప్రాథమిక పాఠశాల పాత ఎల్లాపూర్ లో గత 12 సంవత్సరాలు గా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వాల్గొ కిషన్ ఇటీవల జరిగిన పదోన్నతుల్లో లలో కదం మండలం లోని జెడ్ పి పి ఎస్ లింగాపూర్ లో స్కూల్ అసిస్టెంట్ (జీవ శాస్త్రం ) గా పనిచేస్తున్నారు. ఈనెల 11 న గురువారం తాను గతంలో పనిచేసిన ప్రాథమిక పాఠశాల పాత ఎల్లాపూర్ లో చదువుకుంటున్న 36 మంది విద్యార్థులు కు తన స్వంత డబ్బులు తో స్కూల్ బ్యాగ్స్ ను అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులు చాల మంది నిరుపేదలని అందుకే ఈ విద్యార్థుల కు చేయూత అందిస్తున్నాను అని కిషన్ తెలిపారు. వేరే పాఠశాలలో పని చేస్తున్న తాను గతంలో పనిచేసిన పాత ఎల్లాపూర్ కి చెందిన 36 మంది విద్యార్థులు కు స్కూల్ బ్యాగ్స్ అందజేసినందుకు పాత ఎల్లాపూర్ కాంప్లెక్స్ పీజీ హెచ్ శ్రీమతి ఆసునూరి రమాదేవి, పాత ఎల్లాపూర్ ఎల్ ఎఫ్ ఎల్ జాదవ్ నెహ్రూ లు గ్రామస్తులు సిబ్బంది అభినందించారు.

# గన్ను కంటే పెన్ను విలువైంది

## -విలేకరులు దేశ సైనికుల వలె ప్రజలకు జీతం లేని రక్షణ కారులు

## -డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్

హైదరాబాద్ జూలై 11 (తరణం బ్యూరో) ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడంలో, అన్యాయాలను ప్రపంచం ముందు పెట్టడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ అన్నారు.అలాంటి పాత్రికేయులకు, పాలకులు ప్రభుత్వాలు అందించే సేవలు మాత్రం అధః పాతాళంలోనే కొనసాగుతున్నాయి అని ఎన్నో రకాల ఒత్తిడి లను, ఒడిదుడుకులనెదుర్కొని రాత్రి, పగలు సమయ తేడాలు లేకుండా ఎక్కడ అన్యాయం జరిగిన ప్రజలకు నష్టదాయక సమస్యలను ఎప్పటికప్పుడు సమాజం ముందు పెడుతూ మార్గ నిర్దేశకులుగా సేవలందిస్తున్న జర్నలిస్టులు మాత్రం మాటలలో చెప్పలేని దరిద్రాన్ని అనుభవిస్తూన్నారని అన్నారు .నిత్యం ఎన్నో రకాల భయానక పరిస్థితుల్ని లెక్కచేయకుండా ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ప్రత్యక్షమై ప్రజలకు ఎదురవుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం ఎంత కష్టంతో కూడుకుందో వారికే తెలుస్తుంది అని అక్కడక్కడ కొంతమంది కొన్ని అనివార్య కారణాలవల్ల పెడదారులు పట్టవచ్చు కానీ ప్రజల శ్రేయస్సుకు భంగం కలగకుండా చూసే డ్యూటీని మాత్రం బహిర్గతం చేయడమంటే నిత్యం మృత్యుతో చెలగాటమే అని అన్నారు.అలాంటి విలేకరుల పట్ల ప్రభుత్వ పాలకులు చిన్నచూపు చూస్తూన్నారని వారికి అనుకూలంగా వార్తలు రాయకపోయినా ఒక విషయాన్ని అనేకసార్లు వెలుగులోకి తెచ్చిన పరిష్కరించాల్సిన పాలకుల కోపానికి క్రోధాగ్నికి గురికాక తప్పడం లేదు అని అన్నారు.ప్రతిరోజు కత్తి మీద సాములాగా ప్రమాదకరమైన పరిస్థితులను లెక్కచేయకుండా నిజాలను సేకరించే పనిలో నిమగ్నం అవడం ఒక్కటే ఆ నిస్వార్థ జీవులకు తెలుస్తుంది అలాంటి జీతం లేని సమాజ సేవకులైన జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాల చిన్నచూపు మారడం లేదు కొంతమంది పాలకులు పత్రికా యజమానులుగా మీడియా నిర్వాహకులుగా కొనసాగుతూ పాలనయంత్రంగాన్ని తమ చెప్పు చేతల్లో పెట్టుకొని పేదల భూములు గుంజుకునేటోల్లకు బాసటగా నిలుస్తున్న దాఖలాలు కూడా అక్కడక్కడ లేకపోలేదు. పేదలకు చెందిన రేషన్ బియ్యాన్ని సైతం ప్రజా ప్రతినిధుల దగ్గర ఉండే కొంతమంది ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నా కూడా వారికి రక్షణ కవచంగా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు నిలుస్తున్నారంటే ప్రజాస్వామ్యం ఎంత ఖూనీ అవుతుందో పాలకులకే తెలియాలి కొంతమంది అయితే పొద్దున లేస్తే ఎవరి భూమి కబ్జా చేయాలి ఎవరిని బెదిరించాలి భూములను అక్రమంగా అమ్ముకుని ఆ భూమిని నమ్ముకున్న పేదోన్ని మాత్రం కష్టాలపాలు చేస్తూ అవసరమైతే పాత కాలంలోని దొరల గడీల్లా బంధించి దాడులకు పాల్పడుతున్న చరిత్ర ప్రతి జిల్లాల నుంచి రాష్ట్రస్థాయి వరకు కూడా యదెచ్చాగా కొనసాగుతోంది. పేదోళ్ల జాగాలు కాజేయడం అమ్ముకోవడం కోట్లకు కోట్లు కొల్లగొట్టడం చెమట చుక్క వడవకుండానే కోటీశ్వరులుగా మారడం సమాజంలో నిత్యం చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీలో చేరి రక్షణ కవచాన్ని ఎన్నుకోవడంలో భూకబ్జాదారులే ముందుంటున్నారంటే వాళ్ల దోపిడి ముందు ప్రజలు గెలిపించుకున్న ప్రతినిధులు ఎంత అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలందరూ చూస్తూనే ఉన్నారు అని భూకబ్జాదారుడు తమ భూముల్ని మీ దగ్గర కొనసాగే అనుచరులే కాజేశారని మొరపెట్టుకుంటే ఓట్లేసి గెలిపించిన ప్రజల బాధలు జూడల్నా ప్రజల్ని దోపిడీ చేసుకుంటా నాయకుడికి అన్నీ తానై వ్యవహరిస్తున్న అనుచరుడిని చూడాల్నా అర్థం కాని పరిస్థితి ప్రతి జిల్లాలో నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని నియోజకవర్గాల్లోనూ కొనసాగుతుంది. రాజకీయ నాయకులు ప్రతినిధులుగా ఎన్నికై ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రాబందుల్ని దూరం పెడితే తప్ప మరో సారి ప్రజలు మిమ్మల్ని ప్రతినిధులుగా ఎన్నుకునే అవకాశం ఉంటుంది. ఇప్పుడు ప్రతిరోజు ప్రజల భూముల్ని లాక్కునే వాళ్లే రాజకీయ నాయకుల అనుచరులుగా కొనసాగుతున్న వైనాన్ని చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఎవరు గెలిచినా ప్రజా కీచకులే వారి దగ్గర అనుచరులుగా కొనసాగుతున్నారు. కొత్త సీసా పాతాసారా మాదిరిగా రాజకీయ నాయకుల పాలన కొనసాగుతోంది పత్రికల ముందు మీడియా ముందు మాత్రం ప్రజలు మెచ్చుకునే విధంగా ప్రకటన గుప్పించడం నిత్య కృత్యమైంది ప్రస్తుతం ప్రతి జిల్లాలో నుంచి రాష్ట్ర స్థాయి వరకు గెలిచిన ప్రతినిధులకు ప్రజల ఆస్తుల్ని దోచుకునే అవసరం లేదనే ప్రజలు భావిస్తున్నారు కానీ వారి దగ్గర పనిచేసే అనుచరుగనం ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ ప్రజల భూముల్ని కబ్జా చేయడం బెదిరించడం భయానికి గురి చేస్తూ ఒక నాయకుడు అయితే భూమిని కబ్జా చేసి అది తనదైనట్టు కొనుక్కున్న వాళ్లను బెదిరిస్తూ ఎంతో కొంత ఇస్తాను భూమి మాత్రం నాకు అప్పగించాలని హుకుం జారీ చేస్తున్నాడంటే ఇక్కడుండే చట్టం పాలకులు ప్రజలకెంత ఉపయోగపడుతున్నారో వేరే మాటల్లో చెప్పే అవసరం లేదు నాయకుడు ఎవరైనా అనుచరులుగా చేరేది మాత్రం భూకబ్జాదారులు ప్రజాపీడకులు ఏ పని పాట చేయకుండానే పెద్ద పెద్ద బిల్డింగులు నిర్మించుకునే గూండాలు రాజకీయ నాయకుల అనుచర ఘనంగా వెలిగినంత కాలం ప్రజల కష్టాలు తీరవనేది నేటికీ కొనసాగుతున్న సత్యం ఇప్పటికైనా ఒకసారి గెలిచినా ఎమ్మెల్యేలు, ఎంపీలు మరోసారి గెలవాలనుకుంటే నిత్యం ప్రజల సొమ్ముదిని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న కబ్జాదారులను దూరం పెడితే తప్ప మరోసారి గెలిచే అవకాశాలు తక్కువేనని చరిత్ర చెబుతున్న సత్యం ,కనుక రాజకీయ నాయకులు తమ భవిష్యత్తును కాపాడుకోవాలంటే గత ప్రభుత్వంలో ప్రతినిధుల వద్ద కొనసాగి ప్రజాపీడకులుగా మారిన గూండా గ్యాంగులను కంట్రోల్ చేస్తే గత పాలనకు ఇప్పటి మీ పాలనకు తేడా ఏందో ప్రజలకు చూపిస్తే కొంతలో కొంత అన్న మీ పాలన ద్వారా ప్రజలకు మేలు జరిగే అవకాశాలు మెరుగవుతాయి. రౌడీ గ్యాంగులను గూండా చర్యలకు పాల్పడే అవకాశవాదులను ప్రజాప్రతినిధులు గ్రహించి కొంత మార్పు తీసుకొస్తే తప్ప ప్రజలు ప్రజాప్రతినిధుల్ని నమ్మే పరిస్థితి లేదు ముఖ్యంగా మీ దగ్గర కొనసాగే పిఏలు మీ కంటే ఎక్కువ అజమానిసిని దళారుల వద్ద ఉపయోగిస్తూ నిజమైన పేదవాడు మిమ్మల్ని కలిసే అవకాశం లేకుండా చేస్తూ గూండా గ్యాంగుల ద్వారా లబ్ధి పొంది సామాన్యులను కన్నెత్తి చూడరు గుండా గాళ్లు రావాలని మీ ముందుకు తీసుకొచ్చి ప్రాధాన్యతను పెంచుతున్నారు తప్ప పేద ప్రజల్ని కలిసి అవకాశాన్ని అందుబాటులో పెట్టడం లేదు ప్రజలకు కూడా అర్థమైంది ఏందంటే రాజకీయ నాయకుడు దగ్గరికి వెళ్లి పడి గాపులు కాసే కంటే ఒక రౌడీనో గూండానో కలిసి ఎంతో కొంత ముట్టజెప్పితే పని సులువుగా జరుగుతుందని భావించే పరిస్థితులు ఎక్కువైపోతున్నాయి. గత పాలన మాదిరిగా పాలకుల బాటలోనే మేము నడుస్తాం మా దగ్గర తాబేదారులకు మాత్రమే ప్రాధాన్యతనిస్తాం అంటే ప్రభుత్వమేదైనా గ్యాంగులో మాత్రం పాతవే ఉంటాయి. ఎవర్నో ఒకన్ని పట్టుకొని రేటు మాట్లాడితే పని సులువు అవుతుందని ప్రజలకు సంకేతాలిస్తున్నా ప్రతినిధుల వద్ద ఉండే పిఏలు నిజమైన ప్రజలను ప్రతినిధులకు కలిసే అవకాశం కల్పిస్తే తప్ప నిత్యం ప్రజల్ని పీడిస్తున్న పీడకులెవరో ప్రతినిధులకు చెప్పుకునే అవకాశం దొరుకుతుంది కనుక ఇప్పుడున్న ప్రజాప్రతినిధులకు ప్రజల్ని దోపిడీ చేసే అవసరం లేదని ప్రజలు అనుకుంటున్నారు. అది నిజం చేసి ప్రజలకు దగ్గరవుతారో పాత రౌడీలను ప్రోత్సహించి ప్రజలు ఈసడించుకునే పరిస్థితుల్ని కొనసాగిస్తారోనని కబ్జాదారుల బాధితులు మాత్రం ఎదురు చూస్తున్నారు. ప్రతినిధుల స్పందన ఎలా ఉంటుందో వేచి చూద్దాం అని అన్నారు.

# గ్రామ సచివాలయాలు పంచాయతీలకు అనుసంధానం.

### మళ్లీ సర్పంచుల చేతికే సర్వాధికారాలు.

### టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్.



మదనపల్లె జులై 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :గ్రామ పంచాయతీలకు మళ్ళీ మంచిరోజులు రానున్నాయని,సర్పంచులకు మళ్లీ అధికారాలు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు గ్రామపంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, సచివాలయ వ్యవస్థను తీసుకురావడంతో గ్రామపంచాయతీలు తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నా యన్నారు. పంచాయతీలకు మంజూరైన 14,15 ఆర్థికసంఘం నిధులను వైసీపీ సర్కారు ఇతర అవసరాలకు దారి మళ్లించేదని,తద్వారా పాలకవర్గాలు ఉత్సవ విగ్రహాల్లా మారాయని, అయితే ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థకు మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని యోచిస్తోందన్నారు.సచివాల యాలను గ్రామ పంచాయతీలతో అనుసంధానం చేసేలా అడుగులు వేస్తోందని, సర్పంచులకే పూర్తి అధికారాలు అప్పగించాలని భావిస్తోందన్నారు.అయితే ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా గ్రామ పంచాయతీలకు వెళ్లకుండా సచివాలయాలకు పరుగులు తీస్తున్నారని, సచివాలయాల నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలకు ఉన్నా అందులో పనిచేసే ఉద్యోగులు వారి పరిధిలో లేకుండా పోయారన్నారు. వాటి పర్యవేక్షణను రెవెన్యూ శాఖకు అప్పగించి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం కనీసం పంచాయతీ సాధారణ నిధులు ఖర్చు చేయడానికి కూడా అభ్యంతరాలు తెలిపిందని మండిపడ్డారు. తమకు హక్కులు కల్పించాలని సర్పంచులు పలుమార్లు వైసీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పాలకులు పట్టించుకోలేదని,దీంతో అటు సర్పంచులు కాని ఇటు పంచాయతీ కార్యదర్శులుగాని ఏమీ చేయలేకపోయారన్నారు.నిధుల ఖర్చు విషయంలో జగన్ సర్కారు కట్టడి చేయడంతో పంచాయతీ ల్లో కనీస వసతులు సమకూర్చడానికి ఆపసోపాలు పడ్డారని, కొన్ని పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలను సకాలంలో చెల్లించలేకయారని విమర్శించారు.చిన్నచిన్న మరమ్మతు పనులకు బిల్లులు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడారని,ఆదాయం ఉన్న పంచాయతీలదీ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ వ్యవస్థకు గత వైభవం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతున్నారని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అధికారులతో వరుసగా సమీక్షలు నిర్వహిస్తు న్నారన్నారు. సచివాలయ ఉద్యోగులను పంచాయతీలకు అనుసంధానం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని, సర్పంచులకు అధికారం అప్పగించడం ద్వారా గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజలకు సత్వర సేవలు అందుబాటులోకి తెచ్చేలా అడుగులు వేస్తోందన్నారు.

# ఎల్లప్పుడు మీకు అండగా ఉంటా ...

### మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



కర్నూల్ జూలై 11 కౌతాళం తరణం న్యూస్ : మండల కేంద్రమైన కౌతాళంలో వైసిపి కార్యాలయం నందు అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మంత్రాలు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ మన పార్టీ అధికారంలో లేదని నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని అన్నారు. అధికారులు ఉన్న, అధికారులు లేకున్నా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. అర్ధరాత్రి మీరు ఫోన్ చేసిన నేను స్పందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదాచారి, మండలాలు ఎంపీపీ అమరేష్, కో ఆప్షన్ మెంబర్ మాబు సాబ్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, జడ్పిటిసి రాధ ప్రియదర్శిని, కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ సకిరి తిక్కయ్య,సుధాకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, పాండురంగారెడ్డి, సోమిరెడ్డి, అనిల్ కుమార్, రామన్న గౌడ్, ఆర్కే కిష్టప్ప, చెన్న బసప్ప, సుబ్బరాజు, గురురాజు గౌడ్, శివరాం, గురునాథ్ రెడ్డి, తోవి నర్సప్ప, ఏకామ్ర రెడ్డి, దేవా రెడ్డి, ఈశప్ప గౌడ్, భీమేష్, శ్రీకాంత్, ఆదిరెడ్డి, కుంభలనూరు వీరేష్, గుడికంబాలి సిద్దేశ్, సమద్, వడ్డే రాముడు, వడ్డే చిన్న హుసేని, అంజిని, అలాగే కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వెలుగులో ఘనంగా గుడ్ విల్ కంప్యూటర్స్ 6వ వార్షికోత్సవం.

### చిన్నారులు,వృద్ధులకు పండ్లు,స్నాక్స్ పంపిణీ.



మదనపల్లె జులై 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : పట్టణంలోని అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు సంస్థలో గుడ్ విల్ కంప్యూటర్స్ 6వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్,1వ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.హరిహర ప్రసాద్, బిజెపి నాయకులు బండి ఆనంద్, జెసిబి మధుసూధన్, 2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి, గుడ్ విల్ కంప్యూటర్స్ విద్యార్థులు ముఖ్య అతిథిలుగా వెలుగు సంస్థకు విచ్చేయగా పిల్లలు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా 1వ పట్టణ పోలీస్ స్టేషన్ యస్.ఐ.హరిహర ప్రసాద్ మాట్లాడుతూ మానవ సేవే - మాధవ సేవ అని, వెలుగు సంస్థలో సేవలు అందిస్తున్న సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి మరియు సిబ్బందికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముస్ముందు వెలుగు సంస్థకు తనవంతు సహకారం అందజేస్తామని తెలిపారు.అనంతరం గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి విద్యార్థిని,విద్యార్థులకు ఇప్పుడు అనుసరిస్తున్న కొత్త పాశ్చత్య దేశ సంస్కృతి కేక్ కట్ చేయడం, రోడ్లపై బైక్స్ పైన చేసే విన్యాసాలను పక్కనబెట్టి, దివ్యాంగులకు తమవంతు సహాయం చేయాలని, మంచి పనులు చేయడం వలన మనస్సు బుద్ధి సంతృప్తి చెందుతుందని తెలిపారు. ఇందులో భాగంగా వెలుగు సంస్థకు గౌతమ బుద్ధుని చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు.అనంతరం వెలుగు చిన్నారులకు వృద్దులకు పండ్లు, స్నాక్స్, అవసరార్థమైన కొన్ని మందులను వితరణ చేశారు.అనంతరం అతిథులను గుడ్ విల్ కంప్యూటర్స్ తరపున శాలువాలతో సత్కరించి మొమెంటోను అందజేశారు. అజయ్ ని వెలుగు సంస్థ తరుపున కన్వీనర్ భాగ్యలక్ష్మి శాలువాలతో సత్కరించి మొమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల కొరకు ముఖాముఖీ ఇంటర్వ్యూ

### - వాక్-ఇన్ ఇంటర్వ్యూ కొరకు ఆహ్వానం

### -ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధానాచార్యులు డా. జి. రవీంద్రనాథ్

కడప జూలై 11 (తరణం విలేకరి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళాశాల విద్యాశాఖ కమీషనర్ వారి ఆదేశాల మేరకు, 2024-25 విద్యా సంవత్సరానికి గాను,కడప నగరం లోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల(ఆర్ట్స్ కళాశాల) లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులు హిస్టరీ-1, పొలిటికల్ సైన్స్-1, జియాలజీ-1, జువాలజీ -1 కొరకై అర్హులైన అభ్యర్థులను వాక్-ఇన్ (ముఖాముఖీ) నేరుగా ఇంటర్వ్యూ కొరకు 15.07.2024 సోమవారం రోజు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డా. జి. రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక నియమావళి మేరకు అర్హతలు నెట్, సెట్. పి.హెచ్ డి ఉన్న వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. పనిగంటల ఆధారంగా అతిథి అధ్యాపకులకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను వేతనం చెల్లించ బడుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు తమ విద్యార్హతల సర్టిఫికెట్ లతో కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఆదర్శ మండలముగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం

### - మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం, జూలై 11( తరణం విలేఖరి)మైదుకూరు నియోజకవర్గం లోని పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠాన్ని అన్ని విధాల అవినీతి జరగకుండా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ వీరనారాయణ రెడ్డి అధ్యక్షతనఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా మండలంలోనిసర్పంచులు, ఎంపీటీసీలు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యల పైన చర్చలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు పరిచయ కార్యక్రమనంతరం ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలోప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలు వారిదృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఒక్కొక్క శాఖ పరమైన సమస్యలను, జరిగిన అభివృద్ధిని వివరించడం జరిగింది. అందులో భూ సమస్యలతో పాటు, విద్యుత్, విద్య, మంచినీరు, ఇరిగేషన్,ఆర్టీసీ, ఐసిడిఎస్, శాఖలోని సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రతి పంచాయతీలోప్రతినెల సర్పంచ్, ఎంపీటీసీలుసచివాలయం నందు వివిధ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని సమస్యలపై చర్చించాలన్నారు.తదుపరి వచ్చే మండల సర్వ సభ్య సమావేశంలో నా దృష్టికితీసుకొస్తే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో నా దృష్టికి వచ్చిన ఏ సమస్యలైనా వచ్చే మీటింగ్ నాటికి పరిష్కారం జరిగే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. మండల అభివృద్ధి జరగాలంటే పార్టీలకు అతీతంగా అందరి సహకారం అవసరమన్నారు. మొదటగా మండల అభివృద్ధి తోపాటు బస్టాండ్ ఏర్పాటుకు చొరవ తీసుకుంటామన్నారు.అధికారులు అవినీతికి పాల్పడ కుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తమ సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, తహసిల్దారు శ్రీనివాసులు, డిప్యూటీ తహసిల్దారు జాన్సన్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అర్హులైన పేద క్రైస్తవుల సమస్యలను పరిష్కరిస్తాం

### - సీఐఏసీ జిల్లా అధ్యక్షులు రెవ. డాక్టర్ బిషప్ గొల్లపల్లి డానియల్ (పాపయ్య)



బ్రహ్మంగారి మఠం, జులై 11(తరణం విలేఖరి) :జిల్లావ్యాప్తంగా ఉన్న నిరుపేద క్రైస్తవులకు చట్టపరమైన ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి వస్తే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ, జిల్లా అధ్యక్షులురెవ. డాక్టర్ బిషప్. గొల్లపల్లి డానియల్ (పాపయ్య)పేర్కొన్నారు. గురువారం మండలంలోని రవీంద్రానగర్‌లోని సమాధానకర్త ప్రార్థన మందిరంలో ఏర్పాటుచేసిన క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐఏసి) స్థాపకులు రైట్ రెవరెండ్ బిషప్ డాక్టర్ చేగుడి జాషువా డానియల్ జాతీయ గౌరవ అధ్యక్షులు ఊటుకూరు రాజకుమార్,ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ మునగల మోసెస్ పాల్గొన్నారు.అనంతరం కడప జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు ఈ కమిటీకి నూతన అధ్యక్షులుగా రెవ.డాక్టర్ బిషప్ గొల్లపల్లి డానియల్ (పాపయ్య)ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ లో నాకు అప్పగించిన బాధ్యతను క్రిస్టియన్ల అభివృద్ధి కొరకు, అలాగే సమస్యల కొరకు, దేవుని సేవ కొరకు తాను ముందుండి పోరాడుతానని సమావేశంలో తెలిపారు.అనంతరం నియోజకవర్గాలు వివిధ మండలాల కమిటీలనుఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా యల్లటూరు సాంబశివా రెడ్డి, హాజరైనారు. వీరితోపాటు స్థానిక సంఘ కాపరి చిట్వేలి బాలగురయ్య, జిల్లా అధ్యక్షులు, ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం, వచ్చిన అతిథులను, దైవజనులను శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమానికిస్థానిక సమాధానకర్త ప్రార్థన మందిరం పరిధిలోని దేవుని బిడ్డలు పాల్గొన్నారన్నారు.

# సావిత్రిబాయి పూలే అభ్యుదయ మహిళా కోలాట బృందం కు జిల్లా కలెక్టర్ అభినందనలు

## -ఇంటర్నేషనల్ వండర్స్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం

కడప జులై 11( తరణం బ్యూరో) : భారతీయ సంస్కృతిలో జానపదలు,కోలాటాలకు ఓ ప్రత్యేక స్థానం ఉందని జిల్లా కలెక్టర్ లోకేటి శివశంకర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అంతర్జాతీయ వండర్స్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం దక్కిన ప్రొద్దుటూరు సావిత్రిబాయి పూలే అభ్యుదయ కోలాట బృందం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వండర్స్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు సాధించిన ప్రొద్దుటూరు కు చెందిన సావిత్రిబాయి పూలే అభ్యుదయ మహిళ కోలాట బృందం కు ఆయన అభినందనలు తెలిపారు. మన సంస్కృతిలో భాగమైన జానపదాలు కోలాటాలు కనుమరుగవుతున్న సమయంలో మన జిల్లాకు చెందిన వారు అంతర్జాతీయంగా ఘనత సాధించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.గత నెల జూలై 29వ తేదీన ప్రొద్దుటూరు కు చెందిన మల్లిక బండి ఆధ్వర్యంలో ఓం నమో వెంకటేశాయ ద్వారకా తిరుమల దేవస్థానంలో సావిత్రిబాయి పూలే అభ్యుదయ



మహిళ కోలాట బృందం 222 మంది మహిళలతో దశావతారాల జానపద నృత్య కోలాటం ప్రదర్శించి ఈ విజయాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో మల్లిక బండి, పార్వతి, రమాదేవి, వెంకటసుబ్బయ్య జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి




కడప, జూలై 11 (తరణం ప్రతినిధి )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి – కె. ప్రత్యూష కుమారి సూచనల మేరకు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు కడప రైల్వే స్టేషన్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి – సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, హెల్మెట్ ను నిర్లక్ష్యం చేయకండి మీకోసం మరియు మీకోసం నిరీక్షిస్తున్న వారికోసం, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనదారుడు తమ ప్రాణాలనే కాకుండా కుటుంబ సంక్షేమాన్ని గుర్తించుకోవాలి, వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించడం ద్విచక్ర వాహనదారులకు క్షేమమని తెలిపారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనం అతివేగంగా నడపడం హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రమాదాలు జరిగి మరణిస్తారని తెలిపారు, కుటుంబ యజమాని యువత మరి ముఖ్యంగా విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణం కొనసాగించాలని అతివేగం ప్రాణానికి ముప్పు అని గ్రహించి గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు, రూల్ 167 ప్రకారం రోడ్డు భద్రతకు సంబంధించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమెరా, క్లోజ్డ్ సర్క్యూట్, టెలివిజన్ కెమెరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమెరా, తదితర టెక్నాలజీ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతకు వాడుతున్నట్లు తెలిపారు, హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరము, మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి, మనము హెల్మెట్ వాడి నలుగురికి ఆదర్శంగా ఉండాలి, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేఖర్ కుమార్ స్టేషన్ మాస్టర్, రైల్వే శాఖ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి

కడప, జూలై 11 (తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి సెక్రటరీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి – కె. ప్రత్యూష కుమారి సూచనల మేరకు లీగలే ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై గౌరవనీయులైన హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు కడప నగరం ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల కడప నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి – సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, హెల్మెట్ ను నిర్లక్ష్యం చేయకండి మీకోసం మరియు మీకోసం నిరీక్షిస్తున్న వారికోసం, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనదారుడు తమ ప్రాణాలనే కాకుండా కుటుంబ సంక్షేమాన్ని గుర్తించుకోవాలి, వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించడం ద్విచక్ర వాహనదారులకు క్షేమమని తెలిపారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనం అతివేగంగా నడపడం హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రమాదాలు జరిగి మరణిస్తారని తెలిపారు, కుటుంబ యజమాని యువత మరి ముఖ్యంగా విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణం కొనసాగించాలని అతివేగం ప్రాణానికి ముప్పు అని గ్రహించి గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు, రూల్ 167 ప్రకారం రోడ్డు భద్రతకు సంబంధించి




ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమెరా, క్లోజ్డ్ సర్క్యూట్, టెలివిజన్ కెమెరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమెరా, తదితర టెక్నాలజీ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతకు వాడుతున్నట్లు తెలిపారు, హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరము, మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి, మనము హెల్మెట్ వాడి నలుగురికి ఆదర్శంగా ఉండాలి, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల మనోహర్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సూర్య రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షకీలా బేగం గోవింద్ రెడ్డి, కళాశాల సీనియర్ అధ్యాపకులు రమణయ్య సుబ్రహ్మణ్యం అధ్యాపకులు, పారా లీగల్ వాలంటరీలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం క్రింద రైతుల పొలాల్లో నాటే పండ్ల మొక్కల నిర్వహణ పనులు పక్కాగా అమలవ్వాలి....

## .....జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



అన్నమయ్య జూలై 11( తరణం బ్యూరో)మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం క్రింద రైతుల పొలాల్లో నాటే పండ్ల మొక్కల నిర్వహణ పనులు పక్కాగా అమలవ్వాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. గురువారం ఉదయం డ్వామా శాఖ ఆధ్వర్యంలో... చిన్నమండెం మండలం మల్లూరు గ్రామం మరియు బలిజ పల్లెలలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పనుల ద్వారా ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్న కారు రైతుల పొలాల్లో నాటే పండ్ల మొక్కల నిర్వహణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నమండెం మండలం మల్లూరు గ్రామంలో మామిడి తోట కోసం ఏర్పాటుచేసిన ఒక భూమిలో, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పనులను.... ఒక మామిడి చెట్టును నాటి ప్రారంభించారు. అనంతరం ఆ పనుల కోసం వచ్చిన కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ %ా% ఎకరాకు ఎన్ని మామిడి చెట్లు వేస్తున్నారని, సబ్సిడీలో మామిడి మొక్కలు అందుతున్నాయా లేదా, కూలీలకు నిర్దిష్ట సమయంలో వేతనాలు బ్యాంకు ఖాతాలలో పడుతున్నాయా లేదా, వంటి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పని వద్ద తాగు నీరు, నీడ, గ్రామం లోని ఏఎన్ఎం సహకారంతో ఓ ఆర్ స్ ప్యాకెట్ లూ, ప్రథమ చికిత్స పెట్టె, వంటివి పని వద్ద ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీలైనంత ఎక్కువమంది రైతులకు ఈ పథకం చేరేలా చర్యలు తీసుకోవాలని పిడి డ్వామా మద్దిలేటిని ఆదేశించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు.అనంతరం బలిజపల్లి గ్రామంలో ఒక మామిడి తోటలోని మామిడి చెట్లకి నీటి సరఫరా కోసం చేపడుతున్న పనులను తనిఖీ చేసి, అక్కడి కూలీలతో మాట్లాడి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో పిడి డ్వామా మద్దిలేటి, డ్వామా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## ప్రతి లేఔట్ లో కనీస వసతులు కల్పించాలి

## ఇళ్ల నిర్మాణ లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించారాదు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి

అన్నమయ్య జూలై 11 (తరణం బ్యూరో)హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పని చేసి ఇల్ల నిర్మాణాలను నిర్దేశించి సమయంలోగా పూర్తిచేయాలనిజిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి, సంబధిత అధికారులకు సూచించారు.గురువారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి, హౌసింగ్ ఇల్ల నిర్మాణాలపైఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం జిల్లాలోని ప్రతి లేఔట్ లో మెటీరియల్ ఉండేటట్లు చూడాలన్నారు. ముఖ్యంగా ఇసుక, స్టీలు, సిమెంటు సమస్యలు లేకుండా చూడాలన్నారు. అన్నమయ్య జిల్లాలో 1123 నాన్ స్టార్టెడ్, 9748 బిబిఎల్, 19570 బి ఎల్, 854 లింటల్ లెవెల్ 6135 రూఫ్ లెవెల్, 4751 ఆర్సి లెవెల్ లో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్ సి లెవెల్ లో ఉన్న 4751 ఇళ్లను వందరోజుల లోపల పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించిఎంపీడీవోలు మండల స్పెషల్ ఆఫీసర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసే ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు



సంబంధించి లబ్ధిదారుల కు మెటీరియల్ సకాలంలో అందజేసి వారి నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు.మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మీ పరిధిలోని లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఉన్న సమస్యలు గుర్తించి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. దీంతో ఇల్లు నిర్మాణాలకు సంబంధించిన ప్రోగ్రెస్ బాగా వస్తుందన్నారు. ఇకనుంచి హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ వందరోజుల టార్గెట్ పూర్తి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, డ్వామా పిడి మద్దిలేటి, డి ఆర్ డి ఏ పిడి సత్యనారాయణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఫోటో ఉన్న వాట్సాప్ నెంబర్లతో అప్రమత్తంగా ఉండండి....

## ....జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

అన్నమయ్య జూలై 11 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఫోటో ఉన్న వాట్సాప్ నెంబర్ లతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టర్ ఫోటోతో ఉన్న ఒక ఫేక్ వాట్సాప్ నెంబర్ నుండి.. అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న కొంతమంది అధికారులకు మెసేజ్ లు వెళ్ళినట్టుగా అధికారులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ... తన ఫోటోతో ఉన్న వాట్సాప్ నెంబర్ లతో జాగ్రత్తగా ఉండాలని, అధికారిక నెంబర్ నుంచి మాత్రమే అధికారులతో సంభాషణ జరుగుతుందని పేర్కొన్నారు. అధికారిక నెంబర్ నుంచి కాక మరి ఏ ఇతర నెంబర్ నుంచి అయినా ఎటువంటి మెసేజ్లు వచ్చిన దానిపై సైబర్ సెల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.